# ఈసారి రూ.15 వేల కోట్ల ఐపీవోలు




ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ ప్రైమరీ మార్కెట్లో పబ్లిక్ ఆఫరింగ్‌లు(ఐపీవో) సందడి చేయనున్నాయి. ఈసారి దాదాపు 30కి పైగా కంపెనీలు ఐపీవోల ద్వారా రూ.15 వేల కోట్ల మేర నిధులు సేకరించే అవకాశం ఉంది. ఇందులో 25 కంపెనీల పబ్లిక్ ఆఫరింగ్ ప్రతిపాదనలకు క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి 'సెబీ' ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ కంపెనీలు మార్కెట్ నుంచి రూ.12,500 కోట్లు సేకరించాలనుకుంటున్నాయి. ఇక రూ.3 వేల కోట్ల సమీకరణ ప్రతిపాదనతో ఐపీవోకు వచ్చేందుకు దరఖాస్తు చేసుకున్న ఆరు కంపెనీలకు సెబీ ఇంకా ఆమోదం తెలుపాల్సి ఉంది. ముున్ముందు నెలల్లో ఐపీవోకు వచ్చేందుకు సమాయత్తమవుతున్న కంపెనీల్లో దిలీప్ బిల్డ్‌కాన్, న్యూఢిల్లీ సెంటర్ ఫర్ సైట్, ఉజ్జీవన్ ఫైనాన్షియల్ సర్వీసెస్, క్వెస్ కార్ప్, హిందూజా లేలాండ్ ఫైనాన్స్, సీవేస్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఐపీవోల ద్వారా సంస్థలు రూ.14,461 కోట్లు సేకరించాయి. ఈ ఏడాది గడిచిన మూడు నెలల్లో(జనవరి–మార్చి) ఈక్విటాస్ హోల్డింగ్స్, ఇన్ఫీబీమ్ ఇన్‌కార్పొరేషన్, భారత్ వైర్ రోప్స్, హెల్త్‌కేర్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్, క్విక్‌హీల్ టెక్నాలజీస్, టీమ్‌లీజ్ సర్వీసెస్, ప్రెసిషన్ కామ్‌షాఫ్ట్ సంస్థలు ఐపీవోకు వచ్చాయి.